# Nayanthara : ఛాయ్ వ్యాపారంలోకి లేడీ సూపర్ స్టార్ నయనతార.. ప్రియుడితో కలిసి..



Nayanthara and Vignesh shivan Photo : Twitter

Nayanthara : లేడీ సూపర్ స్టార్ నయనతార ఓ వైపు సినిమాల్లో నటిస్తూనే మరోవైపు వ్యాపార రంగంలోకి అడుగు పెడుతున్నారు.

NEWS18 TELUGU

LAST UPDATED : JULY 31, 2021, 09:23 IST

Published By :Suresh Rachamalla

లేడీ సూపర్ స్టార్ నయనతార ఓ వైపు సినిమాల్లో నటిస్తూనే మరోవైపు వ్యాపార రంగంలోకి అడుగు పెడుతున్నారు. అందులో భాగంగా తాజాగా ఆమె చెన్నైకు చెందిన ఛాయ్ వాలే అనే ఛాయ్ వ్యాపారం చేసే కంపెనీలోఓ పెట్టుబడులు పెట్టారు. ఈ వ్యాపారంలో నయన్ తన ప్రియుడు విఘ్నేష్ కలిసి కొంత ఇన్వెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి ఓ వార్త ప్రస్తుతం సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తోంది. ఇక ఆమె నటిస్తున్న సినిమాల విషయానికి వస్తే.. నయనతార నటిస్తున్న తాజా చిత్రం నెట్రికన్. తెలుగులో మూడో కన్ను పేరుతో విడుదలకానుంది. కరోనా నేపథ్యంలో ఈ సినిమా హాట్ స్టార్‌లో డైరెక్ట్ రిలీజ్ అవుతోంది. నెట్రికన్ ఆగస్టు 13న హాట్ స్టార్‌లో స్ట్రీమ్ కానుంది. ఇక తాజాగా విడుదలైన ట్రైలర్‌లో నయనతార అంధురాలిగా అదరగొట్టింది. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో వస్తున్న ఈ సినిమా ట్రైలర్ నెటిజన్స్‌ను బాగానే ఆకర్షిస్తోంది. నెట్రికన్ సినిమాను విఘ్నేష్ శివన్ నిర్మిస్తోండగా.. మిలింద్ రావ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇది నయనతార నటిస్తున్న 65వ సినిమా. కంటి చూపు లేని యువతి తన వినికిడి శక్తిని ఉపయోగించి సీరియల్ కిల్లర్ ను ఎలా పట్టుకుంది అనేది కథ. కొరియన్ చిత్రం 'బ్లైండ్'కు రీమేక్‌గా వస్తోంది.

ఇక నయనతార నటిస్తున్న ఇతర సినిమాల విషయానికి వస్తే.. రజనీకాంత్ హీరోగా వస్తున్న అన్నాత్తేలో నటిస్తోంది. ఈ సినిమాకు శివ దర్శకుడు. తెలుగులో అన్నయ్యగా దీపావళికి వస్తోంది. దీంతో పాటు కాతువాకుల రెండు కాదల్ అనే తమిళ సినిమాలో

సంబంధిత వార్తలు



ఆదిపురుష్ మూవీ ఎలా ఉంది.. ట్విట్టర్ రివ్యూ..



సంక్రాంతి బరిలో రవితేజ ఈగల్.. అదిరిన కొత్త టీజర్..

NEXT

ఫోటో

Payal Rajput: పరవశంలో తేలిపోతున్న పాయల్ రాజ్‌పుత్.. మరోసారి అలా చిల్ అవుతున్న RX భామ..

Astrology 2023: రాబోయే 23 రోజులు ఈ రాశుల వారికి నరకం..ఇందులో మీ రాశి ఉందా?

Prabhas: 'ఆదిపురుష్' తర్వాత పిచ్చెక్కిస్తోన్న ప్రభాస్ ప్యాన్ ఇండియా ప్రాజెక్ట్స్ లైనప్..

ఉత్తమ కథలు

Payal Rajput: పరవశంలో తేలిపోతున్న పాయల్ రాజ్‌పుత్.. మరోసారి అలా చిల్ అవుతున్న RX

PREV



అదిరిన గోపీచంద్ కొత్త సినిమా ఫస్ట్ లుక్.. మరోసారి పోలీస్ రోల్‌లో మాచో స్టార్..



సైతాన్ వల్గర్ వెబ్ సిరీస్ కాదు.. : దర్శకుడు మహి వి రాఘవ్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్..

నటిస్తుంది నయన్. సమంత ఈ సినిమాలో మరో హీరోయిన్‌గా చేస్తోంది. విజయ్ సేతుపతి హీరోగా చేస్తున్నారు. విఘ్నేష్ శివన్ దర్శకుడు.

మరోవైపు నయన ఫస్ట్ టైమ్ ఓ వెబ్ సిరీస్‌లో నటిస్తున్నట్లు తెలుస్తోంది. నెట్ ఫ్లిక్స్ సంస్థ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న బాహుబలి వెబ్ సిరీస్‌లో నయన్ కీలకపాత్రలో కనిపించనుందని తాజా సమాచారం. వీటితో పాటు నయన్ తెలుగులో చిరంజీవి లూసీఫర్ రీమేక్ చిత్రంలో కనిపించనుందని టాక్ నడుస్తోంది. ఈ చిత్రంలో నయన్ కీలకపాత్రలో కనిపించనుందని అంటున్నారు. దీనికి కొంత స్పష్టత రావాల్సి ఉంది.

**First published:** July 31, 2021, 09:23 IST

తెలుగు వార్తలు, తెలుగులో బ్రేకింగ్ న్యూస్ న్యూస్ 18లో చదవండి. రాష్ట్రీయ, జాతీయ, అంతర్జాతీయ, టాలీవుడ్, క్రీడలు, బిజినెస్, ఆరోగ్యం, లైఫ్ స్టైల్, ఆధ్యాత్మిక, రాశిఫలాలు చదవండి.

Tags: Nayanthara, Tollywood news

నకిలీ పోలీస్.. కోర్టులో ఉద్యోగం ఇప్పిస్తానని మోసాలు

శామ్‌సంగ్ కొత్త స్మార్ట్‌వాచ్‌లో బెస్ట్ ఫీచర్లు.. గుండె సమస్యలను ట్రాక్ చేసే సెన్సార్లు..

అతి తక్కువ వడ్డీ రేటుతో ఓలా ఎలక్ట్రిక్ స్కూటర్లు.. డౌన్‌పేమెంట్ లేదు... ఈఎంఐ రూ.2,000 లోపే

Astrology 2023: రాబోయే 23 రోజులు ఈ రాశుల వారికి నరకం..ఇందులో మీ రాశి ఉందా?

NEXT